ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




# రసన్నపల్లిలో సామాజిక సమానత్వ కార్యక్రమం



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 01. (ప్రజాజ్యోతి)**

కుల వివక్ష నిర్మూలనకు దిశగా నర్సంపల్లి గ్రామంలో బుధవారం సమగ్ర సామాజిక సమానత్వ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని దళితులకు అన్ని దేవాలయాలలో ప్రవేశం కల్పించడం, సహపంక్తి భోజనాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఈ సందర్భంలో చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ రవి, డీటీడివో సౌజన్య, తహసిల్దార్ హిమబిందు, ఇతర సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు.

కార్యక్రమం ప్రారంభంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వాన్ని

## హనుమాన్ జయంతి శోభాయాత్రలు

# శాంతియుతంగా నిర్వహించాలి

## పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 1 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 2న నిర్వహించే హనుమాన్ జయంతి శోభాయాత్రలు, అన్నదాన కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహించాలని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ సూచించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. ఇందుకోసం నిజామాబాద్‌తో పాటు ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి పోలీస్




# గడువు ముగిసింది... ఇక దారి ఏది?

## నక్సలిజంపై అనిశ్చితి మేఘాలు



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 1 (ప్రజా జ్యోతి)**

ఒకప్పుడు పల్లెటూర్లలో తెల్లవారుజామున వినిపించేది కోళ్ల కూయింపే కాదు... పోలీసుల బూట్ల శబ్దం, అటవీ ప్రాంతాల వైపు కదిలే దళాల గర్జన కూడా. గ్రామస్తుల రోజువారీ జీవితం భయం,



# మిషన్ భగీరథ:కనెక్షన్లు సరే..మరి నీళ్లు?

**డోంగ్లి మండలం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 01**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'మిషన్ భగీరథ' పథకాన్ని తీసుకువచ్చింది. అన్ని ఆవాసాలకు శుద్ధమైన తాగునీరు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.. అయితే కొందరు అధికారుల తీరుతో పథకం అభాసుపాలవుతోంది. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో ఏండ్ల తరబడి నుంచి మిషన్ భగీరథ నీరు అందడం లేదు. దీంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలోనే నీళ్లను సరఫరా చేస్తున్నారు.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ అధికారులు నల్లా కనెక్షన్లు ఇచ్చినప్పటికీ భగీరథ నీళ్లను సరఫరా చేయడంలో అధికారులు విఫలం అయ్యారని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు అందిస్తున్నప్పటికి మండలకేంద్రంలో మంచినీటిని అందించకపోవడం గమనార్హం.ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



## కామారెడ్డి రూరల్ సీఐ గా శ్రీధర్ గౌడ్




**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 01. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీధర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం విక్రయించాలి





### దళారులను ఆశ్రయించి మోసపోవద్దు: పోచారం

**బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి**

బాన్సువాడ సొసైటీ పరిధిలోని కొల్లూరు గ్రామంలో, మైలారం సొసైటీ పరిధిలోని తిమ్మాపూర్ లో, వర్ని సొసైటీ పరిధిలోని ఎస్ ఎన్ పురం, పాత వర్ని గ్రామాలలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి అనంతరం వర్ని మండల కేంద్రంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనం, సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిరు
ఈ కార్యక్రమంలోపాల్గొన్న స్థానిక ప్రజాపకార్యక్రమంలో నాయకులు, అధికారులు, రైతులు ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి పోచారం మాట్లాడుతూ...రైతులు పండించిన ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలన్నారు

ప్రభుత్వ మద్దతు ధర
ఎ గ్రేడ్ క్వింటాలుకు రూ 2389/-
దీ గ్రేడ్ క్వింటాలుకు రూ 2369/-
మద్దతు ధర నిర్ణయించిందన్నారు
దేశంలో తెలంగాణ రాష్ట్రం మాత్రమే రైతుల నుంచి పూర్తిగా ధాన్యం కొనుగోలు చేస్తందనీ
రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేయకూడదనీ అధికారులు ఎప్పటికప్పుడు వారిపై నిఘా ఉంచాలని అన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### సర్పంచ్ బోయిని శంకర్


**..పిపిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**

బీర్కూరు మండలంలోని దామరంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో పిపిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బోయిని శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని చివరి దశలో దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు.
ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిపిసి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయిస్తే, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) ప్రకారం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ అవుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ నాగరాజు, మాజీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, తహసీల్దార్ సవాయి సింగ్, సంఘ ఐసి కార్యదర్శి వెంకటేష్, గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కె.పి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ సారధ్యంలో విద్యార్థుల కోసం 6000 డెస్క్ బెంచీలు





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 01. (ప్రజాజ్యోతి)**

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల, కేజీబీవీ బాలికల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ పాఠశాల ఇలా అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలల్లో 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి కి సౌకర్యవంతంగా ఉండేందుకు, నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో , ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య పెరగాలనే ఉద్దేశంతో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కె.పి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 18.000 మంది విద్యార్థిని విద్యార్థుల కోసం సుమారు 4 కోట్ల రూపాయల వ్యయం 6000 డ్యూయల్ డెస్క్ లు పంపిణీకి సిద్ధం చేశారని, ఈ నెల 4వ తేదీ నుండి విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్వయంగా పాఠశాలకు అందించడం జరుగుతుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## పశువులకు గాలి కుంట టీకాలు

**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 1**

బీబీపేట మండలం లోని మల్కాపూర్ గ్రామంలో బుధ వారము రోజున పాడి పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆరు నెలల కు ఒక సారి ఈ టీకాలు వేస్తున్నట్టు అధికారులు తెలియ చేశారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ రామగళ్ళ నాగరాజ్, మండల పశు వైద్య అధికారి హేమ లత, విజయ డైరీ అధ్యక్షులు మదుపు సత్యం రెడ్డి, కక్కెర రాజేశ్వర రావు,సిబ్బంది,మరియు పాడి రైతులు పాల్గొన్నారు



# ఏఎస్పీ,నూతన ఏ ఎస్పీ ఛాంబర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ.






**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 01. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి ఏఎస్పీ కార్యాలయంలోని పాత ఛాంబర్‌ను ప్రజల సౌకర్యార్థం మరియు కార్యాలయ అవసరాలకు అనుగుణంగా అన్ని హంగులతో పునరుద్ధరించడం జరిగింది. ఆధునీకరించిన ఈ నూతన ఛాంబర్‌ను బుధవారం జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర అధికారికంగా ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు/భాదితులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవడానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ప్రశాంతమైన మరియు మెరుగైన వాతావరణం ఉండేలా ఈ మరమ్మత్తులు చేపట్టారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ కార్యాలయాలు ప్రజలకు భరోసా ఇచ్చేలా ఉండాలని, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అధికారుల పనితీరులో మరింత పారదర్శకత, వేగం పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు చేరువగా ఉంటూ వారి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని ఆయన వివరించారు. కార్యాలయ ఆధునీకరణ వల్ల అటు సిబ్బందికి, ఇటు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహ రెడ్డి, కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు (సిఐఎస్), ఎస్ఐలు (ఎస్ ఐ ఎస్) మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# స్పోర్ట్స్ హ్యాకథన్ క్రీడాల్లో విజయం సాధించిన కామారెడ్డి జిల్లా క్రీడా కారులు

### - అభినందించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)
క్రీడలు,సాంకేతికత, ఆవిష్కరణలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చిన స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో జిల్లా క్రీడాకారులు పాల్గొని విశేష పతకాలు సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అభినందించారు.
గచ్చిబౌలి స్టేడియంలో 24 గంటల పాటు నిరంతర కార్యక్రమంగా నిర్వహించిన ఈ వినూత్న స్పోర్ట్స్ హ్యాకథాన్ లో రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థులు, క్రీడాకారులు,స్టార్టప్ లు, యువ ఆవిష్కర్తలు పాల్గొని మొత్తం 2,132 ఆవిష్కరణలను రూపొందించారని తెలిపారు. యువతలో సృజనాత్మకతను వెలికి తీసే ఇలాంటి వేదికలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడల్లో పనితీరు,మెరుగుదల,శిక్షణ విధానాలు,ఫ్యాన్ ఎంగేజ్ మెంట్, స్పోర్ట్స్ టెక్నాలజీ వంటి విభాగాల్లో కొత్త దారులకు ఈ ఆవిష్కరణలు బాట వేస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గెలుపొందిన షటిల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు అవని రెడ్డి మరియు ఆరాధ్య రెడ్డి గోల్డ్ మెడల్ అండర్ 17 గర్ల్స్ డబుల్స్,2ని రన్ మరియు కరాటె లో ధనుష్ కుమార్ అండర్ 14 లో గోల్డ్ మెడల్, శ్రీ వెంకట్ సిల్వర్ మెడల్ అండర్ 9 మంది బాయ్స్ సింగిల్స్,జై ప్రీత్ మరియు జిశాన్ కాంస్య పతకంలి అండర్ 13 మంది బాయ్స్ డబుల్స్,లివిష్ణు మరియు నియాన్ కాంస్య పతకం అండర్ 15 మంది బాయ్స్ డబుల్స్,చేతన కాంస్య పతకంలిఅండర్ 15 గర్ల్స్ సింగిల్స్, అక్షర మరియు చేతన కాంస్య పతకం అండర్ 15 గర్ల్స్ డబుల్స్ లో విజయం సాధించిన వారిని కలెక్టర్ అభినందించారు.
అంతే కాకుండా జిల్లాలో క్రీడాకారులను వెలికి తీసి వారిని స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన (తీత) తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రెటరీ చెల్లాపురం శ్రీకాంత్ నీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్, కోచ్ సందీప్ గౌడ్,క్రీడాకారులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన-ప్రగతి పాలన గ్రామసభలు

### - ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా

రామారెడ్డి ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా నేటి నుండి మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 10 గంటలనుండి గ్రామ సభలు నిర్వహించాలని దృఢ సంకల్పంతో ప్రజలకు చేరువగా ప్రజాపాలనను కొనసాగించాలన్న సదుద్దేశంతో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది. గ్రామసభ ప్రారంభం దశలో జాతీయ గీతం జన గణ మన ఆలపించిన, పిదప ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క సందేశాన్ని వినిపించడం జరుగుతుంది. తదుపరి
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి పాలన' గ్రామ సభల ముఖ్య ఉద్దేశ్యం ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడం మరియు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం.ఈ గ్రామ సభలకు సంబంధించిన ముఖ్య అంశాలు ప్రధాన లక్ష్యంప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటం మరియు స్థానిక సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఈ సభల ప్రధాన ఉద్దేశ్యం.దరఖాస్తుల స్వీకరణగ్రామ సభల్లో ప్రధానంగా ఈ క్రింది పథకాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తారు.మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక సాయం.?రైతు భరోసా రైతులకు పెట్టుబడి సాయం.?గృహ జ్యోతి ఉచిత విద్యుత్ సరఫరా.ఇందిరమ్మ ఇళ్లు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సాయం.?చేయూత పింఛన్ల పంపిణీ.నిర్వహణ తీరుప్రతి గ్రామంలోనూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం



అధికారులు సభలు నిర్వహిస్తారు.?ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.?ప్రతి దరఖాస్తుదారునికి ఒక రసీదు అందజేస్తారు.
పారదర్శకతదరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హుల జాబితాను రూపొందించడం లో పారదర్శకత పాటించడం ఈ కార్యక్రమ ప్రత్యేకత. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా అధికారులను నియమిస్తారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. దరఖాస్తు చేసుకునేటప్పుడు ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను సిద్ధంగా ఉంచుకోవడం మంచిది. యొక్క గ్రామసభలు ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా తెలిపారు.

# దోమకొండలో అక్రమ నిర్మాణంపై ఉద్రిక్తత

### - అక్రమ నిర్మాణమునిలిపివేతకు కోర్టు స్టే ఆర్డర్
### -నిర్మాణ స్థానంలో ఇరు వర్గాల వాగ్వాదం

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 01. (ప్రజాజ్యోతి)**

దోమకొండ మండల కేంద్రంలో
సుమారు కోటి రూపాయల విలువైన స్థలం కబ్జా విషయంలో కోర్టు అక్రమ నిర్మాణాలు ఆపివేయాలని ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడంతో దోమకొండలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.
దోమకొండ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1697 లో
9 గుంటల భూమి ఉంది. బుచ్చ మల్ల పోషవ్వ పేరిట ఉన్న భూమిని తప్పుడు నకిలీ పత్రాలతో ఇతరులు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో బాధితురాలు కామారెడ్డి కోర్టును ఆశ్రయించారు.
కామారెడ్డి అడిషనల్ జూనియర్ మెజిస్ట్రేట్ దీక్ష అక్రమ నిర్మాణాలను ఆపివేయాలని మూడు రోజుల క్రితం ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేశారు.
వివాదాస్పద స్థలంలో భూమిని తప్పుడు పత్రాలతో ఖరీదు చేసిన శరత్ కుమార్ పనులు జరుపుతుండడంతో బాధితుల తరపున బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అక్రమ నిర్మాణం పనులు నిలిపివేయాలని నిరసన చేపట్టారు. పనులు కొనసాగడంతో బాధితులు 100 నెంబర్ డయల్ చేశారు. దోమకొండ ఎస్సై ప్రభాకర్కు పంచాయతీ కార్యదర్శి యాదగిరికి మండల అభివృద్ధి అధికారి తహసీల్దారులకు కోర్టు ఆర్డర్లను బాధితులు అందజేశారు.
కామారెడ్డి ఆర్డీవో ఆదేశిస్తే అక్రమ నిర్మాణాలు ఆపివేస్తానని దోమకొండ పంచాయతీ సెక్రెటరీ యాదగిరి బాధితులకు స్పష్టం చేశారు.
బాధితులు గ్రామపంచాయతీ ముందు సర్పంచ్ ముందు తమ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మిస్తున్నారని ఆందోళన చేపట్టి నిరసన తెలియజేశారు.
దొంగ డాక్యుమెంట్లతో నిర్మాణం... కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్‌ను పట్టించుకోరా?
దోమకొండ మండల కేంద్రంలో 9 గుంటల స్థలంపై వివాదాస్పద నిర్మాణం కొనసాగుతుండటం స్థానికంగా ఆందోళనకు దారితీస్తోంది. దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కొత్తగా నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఈ విషయంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా, 2026 మార్చి 25న కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ జారీ చేసినట్లు సమాచారం. అయినప్పటికీ, ఆ ఆదేశాలను పట్టించుకోకుండా నిర్మాణ పనులు యథావిధిగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి యాదగిరిని సంప్రదించగా, "ఆర్డీవో కార్యాలయం నుంచి అధికారిక కాపీ అందిన తరువాత చర్యలు తీసుకుంటాం" అని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ నిర్మాణం కొనసాగడంపై అధికారుల నిర్లక్ష్యం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# జాతీయ పశు వ్యాధి నియంత్రణ విజయవంతం

-వ్యాక్సిన్ వేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుదల

-170 పశువులకు వ్యాక్సిన్ విజయవంతం

-8 వ దశ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



**సదాశివనగర్, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)**

జాతీయ పశువ్యాధి నియంత్రణలో భాగంగా ఫుడ్ అండ్ మౌత్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని బుధవారం వజ్జపల్లి తండ లో నిర్వహించారు. మండలపశు వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్. సర్పంచ్ మాలోత్ సంధ్య-విజయ్ కుమార్. ఉప సర్పంచ్ బానోత్ రవీందర్. 8 వ దశ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఫుడ్ అండ్ మౌత్ వ్యాధులు పశువుల లో వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి అని దీనివలన పాలు తగ్గడం పెరుగుదల తగ్గడం వంటి సమస్యలు రావడం వలన రైతులకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 170 పశువులకు టీకాలు వేయడం జరిగింది టీకాలు వేసిన ప్రతి పశువు వివరాలు భారత్ పశు దాం యాప్ ద్వారా నమోదు చేయడం జరిగింది అలాగే పశువుల యజమానులు రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు ఓటీపీ పంపించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం తద్వారా డేటా నమోదు పారదర్శకంగా నిర్వహించబడింది అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ అహల్య. గోపాల మిత్రులు కాశిరెడ్డి. రాజేశ్వర్. మురళి. పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థిని స్వేచ్ఛా



కామారెడ్డి రూరల్ 01ఏప్రిల్ ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల విద్యా సంస్థలు ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దడంలో ముందంజలో ఉన్నాయని మరోసారి రుజువైంది. కామారెడ్డి జిల్లా దోమకొండలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల (గర్ల్స్)లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని మాల్తూమ్ స్వేచ్ఛా జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం విశేషం.

తాడ్వాయి మండలానికి చెందిన నందివాడ అనే మారుమూల గ్రామ నివాసి అయిన స్వేచ్ఛా, సాధారణ కుటుంబానికి చెందినప్పటికీ తన ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదుగుతోంది. తల్లిదండ్రులు రాములు దంపతులు తమ కుమార్తె ప్రతిభను చిన్నప్పటినుంచే గుర్తించి, చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని ప్రోత్సహించారు. ఆమెకు రగ్బీ ఆటపై ఉన్న మక్కువను గమనించి, అదే రంగంలో ముందుకు సాగేందుకు పూర్తి సహకారం అందించారు.

ఈ ప్రోత్సాహంతో స్వేచ్ఛా భువనేశ్వర్‌లో జరగనున్న జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం వారి కుటుంబానికి మాత్రమే కాకుండా గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచింది. తమ కుమార్తె ఈ స్థాయికి చేరుకోవడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆమె మరింత ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు.

ఇక ఈ విజయానికి తోడ్పడిన దోమకొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ (పి డి), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి ఈ టీ) మరియు ఇతర సిబ్బందికి స్వేచ్ఛా కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వం, శిక్షణ వల్లే ఈ విజయాన్ని సాధించగలిగిందని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభ వెలుగులోకి వస్తోందని, సరైన ప్రోత్సాహం ఉంటే పిల్లలు జాతీయ స్థాయిలో రాణించగలరని స్వేచ్ఛా ఉదాహరణగా నిలుస్తోంది.

# సన్మానం పై ఫైర్

-- ప్రభుత్వ కార్యాలయమా, ప్రైవేటు కార్యాలయమా

-- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న నూతన పాలకవర్గం

-- సన్మానాలకు అడ్డాగా గ్రామపంచాయతీ కార్యాలయం

-- గ్రామ కార్యదర్శి కార్యక్రమంలో ఉండడం విడ్డూరం

-- ప్రజా సమస్యల పక్కనపెట్టి సన్మానాలకు పెద్దపీట వేస్తున్న నూతన పాలకవర్గం

-- ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి మండల అధ్యక్షుడు





**కామారెడ్డి (ఆర్ సి) ఏప్రిల్ 1, భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

భిక్కనూరు పట్టణం లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన సన్మాన కార్యక్రమం తీవ్ర అభ్యంతరకరమని బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. జిల్లాస్థాయి పదవులు వస్తే పార్టీ ఆఫీసులోనో, ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సన్మానం చేసుకోవాలి తప్ప పంచాయతీ ఆఫీసులో పార్టీ కార్యక్రమాలు చేయడం చట్ట విరుద్ధమని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న సర్పంచ్, వార్డు మెంబర్లు ఇలాంటి ప్రైవేటు కార్యక్రమాలను ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదని, దీనిపైన వెంటనే వివరణ ఇవ్వాలని లేదంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఉప్పరి రమేష్ పేర్కొన్నాడు.

## జనాభా లెక్కల ఇంటింటికీ నంబరింగ్

**కామారెడ్డి రూరల్ 01 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో జనాభా లెక్కల నిర్వహణలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇళ్లకు నంబర్లు కేటాయించే కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ అధికార బృందం నంబర్లు నమోదు చేసింది. ఈ ప్రక్రియ ద్వారా గ్రామంలోని జనాభా వివరాలను సమగ్రంగా సేకరించేందుకు చర్యలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన పాల్గొని సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. గ్రామ ప్రజలు కూడా సహకారం అందిస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడ్డారు.జనాభా లెక్కలు ఖచ్చితంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఇది కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**రామారెడ్డి ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలంలోని పోసానిపేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఐదవ తరగతి పిల్లలకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ లో భాగంగా నూతన గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, ఉపసర్పంచ్ అంజయ్య, నూతన గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంగాధర్, మరియు సభ్యులు పాల్గొని పిల్లల యొక్క సృజనాత్మకత, ఆట,మాట,పాట సమగ్ర అభివృద్ధి ని చూసి మురిసిపోయి పిల్లలను,ఉపాధ్యాయులను అభినందించారు. నూతన విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్స్ రావడానికి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు జ్యోత్స్న ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు శివకృష్ణ, శ్రీనివాస్, రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిస్కూల్ గుట్ట లో విద్యుత్ అదనపు నియంత్రిక ఏర్పాటు



**గాంధారి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పిస్కిల్ గుట్ట తాండలో విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారానికి అదనపు నియంత్రికను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రస్తుత నియంత్రికపై అధిక భారం ఉండటంతో సమస్యలు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు గుర్తించారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన అధికారులు చర్యలు చేపట్టారు. పిస్కిల్ గుట్ట తాండ సర్పంచ్ బాదావత్ రేణుబాయి-రాములు సూచనల మేరకు విద్యుత్ శాఖ అధికారులు అదనపు నియంత్రికను ఏర్పాటు చేశారు.డీఈ విజయ సారధి ఆదేశాల మేరకు ఏడీఈ మల్లేష్, గాంధారి ఏఈ లక్ష్మణ్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది పనులను పూర్తి చేశారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గాంధారి ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి )**

గాంధారి మండలంలోని చిన్న పోతంగల్ గ్రామంలో బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని తెలిపారు. సన్నరకం ధాన్యానికి బోనస్‌ను క్వింటాల్‌కు రూ. 500ను ప్రభుత్వం చెల్లిస్తోందని ఆయన తెలిపారు .



# నేడు దుర్గంలో కుస్తీ పోటీలు

## ఎస్. ఐ ఆంజనేయులు ఆహ్వాన పత్రిక అందజేత

**గాంధారి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని దుర్గం గ్రామపంచాయతీలో హనుమాన్ జయంతి వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో ప్రత్యేకంగా కుస్తీ పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు స్థానిక ఎస్.ఐ. ఆంజనేయులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి, కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 2వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు కుస్తీ పోటీలు ప్రారంభం కానున్నాయి. గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తూ నిర్వహిస్తున్న ఈ పోటీలకు పరిసర ప్రాంతాల నుండి క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొలని కోరారు .ఈ



కార్యక్రమంలో సర్పంచ్ చంద్రి బాయ్, మిట్టియా నాయక్, ఉప సర్పంచ్ రామవత్ శంకర్, మాజీ సర్పంచ్ రవికుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సకారం నాయక్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# పేట్ సంగంలో నేటి నుండి మూడు రోజుల జాతర ప్రారంభం





**గాంధారి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పేట్ సంగం గ్రామంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర నేటి నుంచి ఘనంగా ప్రారంభమైంది. శనివారం వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరకు గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతరలో భాగంగా తొలి రోజునే ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఎడ్లబండ్ల ప్రదర్శన కన్నుల పండువగా సాగనుండగా, భక్తుల జయజయధ్వానాల మధ్య రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే దిశగా ఏర్పాటు చేస్తున్న కుస్తీ పోటీలు జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. మల్లయోధులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ పోటీలకు భారీగా హాజరుకానున్నారు. ఈ మహోత్సవానికి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని జాతరను విజయవంతం చేయాలని ఆలయ



కమిటీ సభ్యులు కోరారు. అలాగే కుస్తీ పోటీల్లో పాల్గొనదలచిన మల్లయోధులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టలు అందజేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి**


కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో పేద కుటుంబానికి చెందిన పెళ్లికూతురికి సహాయం అందిస్తూ టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆదర్శప్రాయంగా నిలిచారు. గ్రామానికి చెందిన సోమారం సాయిలు, భూదేవి దంపతుల కుమార్తె సౌందర్య వివాహం సందర్భంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఆయన, స్వయంగా గ్రామానికి వెళ్లి పుస్తె మట్టలు అందజేశారు.

పెళ్లి వంటి ముఖ్యమైన సందర్భాల్లో పేద కుటుంబాలు ఎదుర్కొనే కష్టాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయం అందించడం ద్వారా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తన సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. ఈ సహాయం వల్ల వధువు కుటుంబానికి ఎంతో ఉపశమనం కలిగిందని గ్రామ ప్రజలు తెలిపారు.

ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, అవసరమైన వారికి సకాలంలో చేయూత అందించడం ఎంతో గొప్ప విషయమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీలు జూలూరి సుధాకర్, నిమ్మ విజయకుమార్ రెడ్డి, గౌరు నవీన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీ, సాయి బాబా, ప్రణీత్, అజీజ్, వార్డ్ సభ్యులు కోటి, బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్, అరుణ్, పండు శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగితే పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, సమాజంలో పరస్పర సహకారం మరింత బలపడుతుందని స్థానికులు పేర్కొన్నారు.



# నేడు గాంధారిలో 'గ్రామసభ'

## సర్పంచ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం



**గాంధారి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)**

గ్రామ సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని గాంధారి గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నట్లు సర్పంచ్ రేణుక--సంజీవ్ యాదవ్ తెలిపారు. ఈ గ్రామసభకు గ్రామస్థులు, యువజన సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఈ సభను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారం అత్యంత కీలకమని ఆమె అన్నారు. గ్రామసభ ముగిసిన వెంటనే హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ యశోద హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జరిగే ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని ఉచిత పరీక్షలు, వైద్య సలహాలు అందించనున్నారు. గ్రామంలోని రోగులు, వృద్ధులు మరియు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

## కన్నీటి గాథ ఆదుకునే వారి కోసం ఆర్తనాదం

కామారెడ్డి (ఆర్ సి)భిక్కనూరు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా, డిచ్ పల్లి మండలం,సుద్దపల్లి గ్రామానికి చెందిన ఎంబడి రజిత గత కొంతకాలంగా పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతూ, లివర్ ఇన్ఫెక్షన్కు గురై ప్రస్తుతం నిమ్స్ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతుంది. అత్యవసర చికిత్స నిమిత్తం రక్తం ఎక్కించాల్సిందిగా వైద్యులు సూచించారు. ఏ గ్రూపు రక్తం వారైనా రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయవలసిందిగా భర్త ఎంబడి గంగాధర్ దాతల సహాయం కోరుతున్నాడు. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కొరకు 40 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. కాబట్టి దయార్థ హృదయం గలవారు మీకు తోచినంత ఆర్థిక సహాయాన్ని వారికి అందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారు. మనం అందించే ప్రతి రూపాయి ఆమె కోలుకోవడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి చేసే సాయం చిన్నదైనా దాని ప్రతిఫలం గొప్పగా ఉంటుంది. అని గ్రహించి దాతలు ముందుకు వచ్చి సహకరించాల్సిందిగా కుటుంబ సభ్యుల ప్రార్థన. రక్తదానం, ఆర్థిక సహాయం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు9652160158,9963504061

## చలివేంద్రం ప్రారంభం

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 1 (ప్రజా జ్యోతి)**

ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో సిరికొండ మండలం మైలారం గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రయాణికుల దాహార్తి తీర్చే ఉద్దేశంతో ఈ సేవను ప్రారంభించడం స్థానికుల ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సర్ధన్ సదానంద్, ఉప సర్పంచ్ సుగ్గెం నితీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండకాలంలో ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించడం గ్రామ పంచాయతీ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. "ప్రజల సేవే మా లక్ష్యం... ప్రయాణికుల దాహార్తి తీర్చుడం మా కర్తవ్యం" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రావుట్ల చిన్న గంగదాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరంతో ఆదర్శంగా నిలిచిన ధర్మారావుపేట గ్రామం

- తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరం
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 01. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ధర్మరావుపేట గ్రామంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, వార్డు సభ్యులు,యువజన సంఘాల సహకారంతో నిర్వహించిన రక్తదాన శిఖరం విజయవంతం కావడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు తెలియజేశారు. 47 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత సామల సంతోష్ రెడ్డి ని సన్మానించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 51 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.



ఈ సందర్భంగా డాక్టర్ బాలు, ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ లు,యువ పాలకవర్గం తలసేమియా వ్యాధి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కామారెడ్డి జిల్లాకే ఆదర్శంగా నిలవడం జరిగిందని, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ చిన్నారులకు ప్రతి 15 రోజులకు రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను, స్టీల్ వాటర్ బాటిల్ లు,టిఫిన్ బాక్స్ లను అందజేసిన దాతలు కమ్మరి ప్రవీణ్,దోమకొండ శ్రీనివాస్,మందుల రామచంద్రం లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకన్న,ఎల్లంకి సుదర్శన్,నంగునూరి కాశీనాథం గ్రామ యువత పాల్గొనడం జరిగింది.

# తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి





## సిబ్బంది, ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్ష

**నిజామాబాద్ రూరల్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**

సిరికొండ తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సందర్శించి, కార్యాలయ పనితీరుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రవీందర్ రావుతో సిబ్బంది వివరాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించి సమాచారం పొందారు.

కార్యాలయంలో ఉన్న సిబ్బంది సంఖ్య, కంప్యూటర్ ఆపరేటర్ల వివరాలు, అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రజల అవసరాలకు సరిపోతున్నారా అనే అంశాలపై విచారణ జరిపారు. ప్రజల సమస్యలు సమయానికి పరిష్కారమవుతున్నాయా అనే విషయాన్ని కూడా తెలుసుకున్నారు.

రేపు నిర్వహించనున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంపై తీసుకోనున్న చర్యలను కూడా తహసిల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చిన మహిళలతో మాట్లాడి, ఇందిరమ్మ ఇళ్లపై సమాచారం, కార్యాలయ సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలు సమర్థంగా పనిచేసి ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అవసరమైతే సిబ్బంది పెంపుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇదే సమయంలో సిబ్బంది కొరతతో పాటు కొత్త భవనం అవసరం ఉందని తహసిల్దార్ రవీందర్ రావు వివరించగా, దీనిపై పరిశీలిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, న్యావనంది హుస్సేన్ నగర్, కుర్దుల్‌పేట్, చీమన్‌పల్లి, పెద్ద వాల్గోట్, మైలారం గ్రామాల సర్పంచులు, కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ గోదాం లో పేకాట

**ఆర్మూర్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి**

ఆర్మూర్ మండలం పిప్రి గ్రామం లో ప్రాథమిక వ్యవసాయ గోదాం పేకాటకు అడ్డాగా మారిందా? వ్యవసయానికి అవసరం అయినా మందులు పరికరాలు రైతు లకు ఉపయోగకరంగా ఉండసిన గోదాం లో పేకాట ఆడుతూ కనిపించరు. సొసైటీ అధీనం లోనే ఉన్న గోదాం కు ఎలాంటి రక్షణ లేదు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత చూసేది ఎవరు? సొసైటీలో సైతం బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడం ద్వారా సిబ్బంది ఆగడాలని అరికట్టువచ్చని రైతులు అంటున్నారు. దీంతో ఆయా సొసైటీల సిబ్బంది కిష్టారాజ్యంగా మారిందని రైతులు అంటున్నారు. ఇతర ప్రభుత్వ శాఖలో బయోమెట్రిక్ విధానం అమలు తీరు ను సొసైటీలో అమలు చేయాలని రైతులు అంటున్నారు. ఇతర శాఖల ప్రాథమి క సొసైటీల సిబ్బంది పనితీరుపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

ప్రాథమిక సొసైటీల పనితీరు మెరుగుపరచాల్సిన బాధ్యత పై స్థాయి అధికారులకు ఉన్నప్పటికీ, అదనపు సొసైటీల బాధ్యతలు కారణంగా దృష్టి సారించడం లేదన్న విమర్శలు లేకపోలేదు. ఉన్నత స్థాయి అధికారికి నాలుగు సొసైటీలు బాధ్యతలు అప్పగించడం ద్వారా ఏ సొసైటీలో ఖచ్చితమైన విధులు నిర్వహించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.



# ఐఐటీ ఫౌండేషన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 1 (ప్రజా జ్యోతి)**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలంటే పాఠశాల దశ నుంచే సరైన దిశలో శిక్షణ అత్యవసరమని సిరికొండ మండల తహసీల్దార్ ఆర్. రవీందర్ రావు అన్నారు.

సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన ఐఐటీ ఫౌండేషన్ వార్షిక పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి తహసీల్దార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలోనే ఐఐటీ ఫౌండేషన్ వంటి శిక్షణలు విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాలను పెంపొందించడంలో ఈ శిక్షణలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఐఐటీ శిక్షణల ద్వారా ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే అవకాశాలు మెరుగుపడతాయని, ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు బలమైన పునాది ఏర్పడుతుందని చెప్పారు. చిన్న వయస్సులోనే సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో చదివితే లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని సూచించారు.

పాఠశాల యాజమాన్యం చేపడుతున్న ఈ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 1 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం తూంపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తూంపల్లి మాజీ పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ రాములు నాయక్ మనవరాలి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే, వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు చందర్ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఆర్మూర్ బాల్ రాజు, శ్రీనివాస్, ఎర్రన్న, యూత్ కాంగ్రెస్ నాయకుడు మహేందర్, స్థానిక సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఇతర గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



